# మొదటి భారత్-చైనా థింక్ టాంక్ ల ఫోరం, న్యూ ఢిల్లీ

డిసెంబర్ 10, 2016

మొదటి భారత్-చైనా థింక్ టాంక్ ల ఫోరం న్యూ ఢిల్లీ లో 9-10 డిసెంబర్ 2016 న చోటుచేసుకుంది.  ఈ ఫోరం ను ఇనిస్టిట్యూట్ ఆఫ్ చైనీస్ స్టడీస్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ మరియు చైనీస్ అకాడెమీ ఆఫ్ సోషల్ సైన్సెస్ వారు సంయుక్తంగా నిర్వహించారు.  ఈ ఫోరం మే 2015 లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది చైనా కు చేసిన పర్యటన లో భారత విదేశీ వ్యవహారాల మంత్రాలయం మరియు చైనీస్ అకాడెమీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ల మధ్య కుదిరిన మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ ద్వారా స్థాపించబడిన ద్వైపాక్షిక వేదిక.

“దగ్గరి భారత్-చైనా అభివృద్ధి భాగస్వామ్యం వైపు” అనే శీర్షిక పై, భారత్ మరియు చైనా ల మధ్య బలమైన సంబంధాలు, భారత్-చైనా ల మధ్య వ్యూహాత్మక సమాచారాన్ని బలపరచుట, ఆర్థిక బంధాలను ప్రోత్సహించుట, ఇరు ప్రజల మధ్య సహకారాన్ని మరియు ప్రాంతీయ ఆర్థిక మరియు భద్రతా నిర్మాణాలను ప్రగాఢం చేయుట వంటి అంశాలతో సహా అనేక అంశాలపై ఈ ఫోరం లోతైన చర్చలు జరిపింది.  ఈ ఫోరం లో రెండు దేశాల నుండి ప్రముఖ వ్యూహాత్మక మేధావులు, ఆర్థిక శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు మరియు సాంఘిక శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

రెండు దేశాల లోని మేధావి వర్గాలు  ఎప్పటి కప్పుడు చర్చలు చేసేందుకు ఒక సంస్థాగత వేదికను ఈ ఫోరం అందిస్తుంది.  అనేక ముఖ్యమైన మరియు పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాలపై అనేక రంగాల మేధావులు చర్చించి రెండు దేశాల ప్రభుత్వాలకు నిర్మాణాత్మక సలహా సూచనలు ఇవ్వటానికి ఈ ఫోరం ఒక సానుకూలపరిచే నమూనా యంత్రాంగాన్ని కల్పించింది.  ఇరు పక్షాలు ఈ ఫోరం బలపరచటాన్ని కొనసాగించాలని అంగీకరించారు.

నిష్కాపట్య మరియు సుహృధ్భావ వాతావరణం లో జరిగిన చర్చలు ఇరు పక్షాల మధ్య పరస్పర నమ్మకం మరియు అవగాహన ను పెంచటానికి దోహదపడ్డాయి. భారత్-చైనా బంధాలు 21 వ శతాబ్దం లోని కీలక బంధాలలో ఒకటని పాల్గొన్న సభ్యులు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు మరియు జటిలమైన అంతర్జాతీయ పరిస్థితులలో, అవి స్థిరతను తేవటంలో గణనీయమైన పాత్రను పోషించగలవని ఇంకా ఆసియా-పసిఫిక్ ప్రాంతములో ఆర్ధిక అభివృద్ధికి దోహదపడగలవని వారు అభిప్రాయపడ్డారు.

రెండవ భారత్-చైనా థింక్ టాంక్ ల ఫోరం బీజింగ్ లో 2017 లో జరుగుతుంది.

న్యూ ఢిల్లీ
డిసెంబర్ 10, 2016